ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

బుధవారం 17, సెప్టెంబర్ 2025

రైతులకు అవసరమైన మేరకు

# యూరియా పంపిణీ

- విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**నస్పూర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన మేరకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్‌తో కలిసి రైతులతో మాట్లాడారు. వ్యవసాయ సాగుకు అవసరమైన మేరకు యూరియా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భీమవరం **మిగతా 2లో..**

# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

**ఒక్క బస్తా కోసం క్యూలైన్.. - సాగుకు సరిపడా పంపిణీ చేయాలిరోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన రైతులు**

**వేమనపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

వేమనపల్లి మండల పరిధిలో యూరియా కొరత రైతులకు ఆందోళనకు గురిచేస్తుంది. అరకొరగా సరఫరా చేస్తున్న యూరియాను పొందడం కోసం రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు.. నీల్వాయిచెన్నూరు ప్రధాన రహదారిపై మంగళవారం రోడ్డు దిగ్బంధం చేశారు. సరిపడా యూరియా సరఫరా చేయాలని నినదించారు. సరైన సమయంలో యూరియా సరఫరా చేయకపోవడంతో పంటలకు నష్టం జరుగుతుందని పంటలు దిగుబడిపై ప్రభావం చూపనుందని ఆవేదన వెళ్లగక్కారు. 15 రోజుల క్రితం రైతులు యూరియా కోసం క్యూ లైన్‌లో ఉండగా పూర్తిస్థాయిలో యూరియా దొరకలేదు. ఒక్కో రైతుకు ఒక్కో బస్తా చొప్పున పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా సహకార సంఘం అధ్యక్షులు కుబిడే వెంకటేష్ మాట్లాడుతూ, పదేండ్లలో రైతులు యూరియా కోసం లైన్లో నిలుచున్న దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రైతు రాజ్యంగా గొప్పగా చెప్పుకోవడం తప్ప రైతులకు ఎటువంటి సంతోషం లేదని విమర్శించారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా రెండు రోజుల్లో ఇవ్వాలని, లేని యెడల రైతుల పక్షాన ఆందోళనలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు. సంఘటన స్థలానికి *మిగతా 2లో..*





# నూతన జీఎంను సన్మానించిన సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం

**మందమర్రి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**



మందమర్రి ఏరియా నూతన జియంగా బాధ్యతలు చేపట్టిన రాధాకృష్ణకి సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం 7856 ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఘనంగా పూల బొకే శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా సంఘం అధ్యక్షులు ధారావత్ పంతుల నాయక మాట్లాడుతూ, ఏరియాలోని సింగరేణి గిరిజన ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. రోస్టర్ పాయింట్ కానీ, పదోన్నతులు, గానీ క్వార్టర్ల విషయంలో పలు విషయాలపై రాతపూర్వకంగా **మిగతా 3లో..**

# 22వ తేదీ నుంచి ఓపెన్ ఎస్ఎస్‌సి, ఓపెన్ ఇంటర్ పరీక్షలు

- మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య

**నస్పూర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లాలో ఈనెల 22వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఓపెన్ ఎస్ఎస్‌సి, ఓపెన్ ఇంటర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 22, 23, 24, 25, 26, 27, 28 తేదీలలో కార్యాచరణ ప్రకారంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అక్టోబర్ 6, 13 తేదీలలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు.

# ఉపాధ్యాయులు విద్యారంగానికి చేస్తున్న కృషి అభినందనీయం

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి

**కాగజ్‌నగర్ టౌన్, సెప్టెంబర్ 16, ప్రభాత వార్త**



ఉపాధ్యాయులు విద్యరంగానికి చేస్తున్న కృషి అభినందనీయమని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అన్నారు. మంగళవారం టిఆర్ఎస్ఎంఎ (తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ విద్యా ధరి స్కూల్‌లో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి **మిగతా 2లో..**



# ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు, జూనియర్ కళాశాల మంజూరు చేయాలి

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు, తాండూరు మండలంలో జూనియర్ కళాశాల మంజూరు చేయకపోతే రానున్న ఎన్నికల్లో విద్యార్థుల శక్తి ఏంటో చూపిస్తాం అని తాండూరు మండలంలో ప్రధాన రహదారిపై బిఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ అద్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా *మిగతా 2లో..*

# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

(మొదటిపేజీ తరువాయి)

నీల్వాయి ఎస్సై కోటేశ్వర్ తమ సిబ్బందితో చేరుకొని వ్యవసాయ శాఖ అధికారి వీరన్నతో మాట్లాడారు. రైతులకు సరిపడా యూరియా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతుల ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పురాణం లక్ష్మీకాంత్, మాజీ సర్పంచ్ కొండగొర్ల బాపు, బెడ్డల రాజలింగు, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు బుర్రి రమేష్,చెన్నూరు సంతోష్,రైతులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు, జూనియర్ కళాశాల మంజూరు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

బిఆర్ఎస్వీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం వల్ల ఎంతో మంది విద్యార్థులు నష్టపోతున్నారని, విద్యార్థులు తల్లిదండ్రులు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి ఉందని, అలాంటి విద్యార్థులు మేనేజ్మెంట్ ఫీజులు భరించకపోవడం వల్లనే స్కాలర్షిప్ పై ఆధారపడి ఎంతోమంది విద్యార్థులు చదువుకుంటున్నారని, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల స్కాలర్‌షిప్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, విద్యార్థులను అరిగోసలు పెడుతున్నారని అన్నారు. అదేవిధంగా ఇంటర్, మరియు ఉన్నత విద్యాసంస్థలైనటువంటి డిగ్రీ, పిజీ ఎంబీబీఎస్, ఎంబీఏ, ఫార్మసీ, బిఈడి, ఇంజనీరింగ్ విద్యాసంస్థలు, వృత్తి విద్య కోసం సంబంధించిన విద్యాసంస్థలు అన్ని కూడా ఏక తాటిపైకి వచ్చి స్కాలర్షిప్ విడుదల అయ్యేంతవరకు కళాశాలలు మూసివేస్తామని చెప్తున్నారు. అంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా స్పష్టంగా కనిపిస్తోంది అని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, ఇక్కడ ఎన్నికల సమయంలో తాండూరు మండలానికి జూనియర్ కళశాల తీసుకువస్తాను అని మాయ మాటలు అబద్దపు హామీ ఇచ్చిన మరిచిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇప్పటి వరకు కళాశాల మాట ఎత్తకపోవడం వలన ఈ మండలంలోని ఎంతో మంది విద్యార్థులు ఇంటర్ విద్యకు దూరం అవుతున్నారు అని, ఎంతో మంది పేద విద్యార్థుల చదువుకు దూరం అయి ఎటు కాకుండా పోతున్నారనీ వారు ఆవేదన చెందారు. వెంటనే ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇచ్చిన హామీ మేరకు జూనియర్ కళశాల ప్రారంభించకపోతే నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దఎత్తున దశలవారీగా కార్యక్రమాలు నిర్వహించి, జిల్లాలో ఉన్న ప్రతి ప్రభుత్వ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, అదే విధంగా రానున్న ఎలక్షన్‌లో విద్యార్థుల సత్తా ఏంటో చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ తాండూరు మండల అధ్యక్షులు శ్రీకాంత్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఆడెపు అరుణ్, సీనియర్ నాయకుడు క్రిస్టెఫార్, సత్యనారాయణ, చింటూ, కాటం రాకేష్, రిజ్వాన్, చోదన్, ప్రశాంత్, సరిష్, అక్రం, జుబేర్, ఇమానుఎల్, కైఫ్, జడి పోశం, రంజిత్, శివ శంకర, చరణ్, వినయ్, కుమార్ బిఆర్ఎస్వీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు విద్యారంగానికి చేస్తున్న కృషి అభినందనీయం

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యా రంగానికి చేస్తున్న కృషి అభినందనీయమని భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దడంలో వారి పాత్ర చాలా కీలకం అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న వారందరూ విద్యారంగంలో మరింత కృషి చేసి సమాజాభివృద్ధికి దోహదపడాలని కోరారు. అనంతరం టిఆర్ఎస్ఎంఎ యాజమాన్యం తరపున ఎమ్మెల్యే కోవ లక్ష్మి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఆర్ఎస్ఎంఎ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు, శివరాత్రి యాదిగిరి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దపల్లి కిషన్ రావు, జిల్లా అధ్యక్షులు దేవ భూషణం, జనరల్ సెక్రెటరీ తిరుపతి చారి, ట్రెజరర్ రాజేంద్రప్రసాద్, రాష్ట్ర జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నదిలో నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

ఎక్కువ ప్రాంతాల నుండి గోదావరి నదిలో నీరు చేరుతున్న దృష్ట్యా నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీర ప్రాంతాన్ని మండల తహసిల్దార్ రఫతుల్లాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎగువ ప్రాంతాలలో వర్షం కురుస్తున్నందున ప్రాజెక్టుల నుండి వరద నీరు గోదావరి నదిలోకి చేరుతుందని, ఈ నేపథ్యంలో నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ఇందు కొరకు పోలీస్, మున్సిపల్ శాఖల నుండి సిబ్బందిని నియమించి గోదావరి నది తీర ప్రాంతంలో నీటి పరిస్థితిని పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌ను ఆదేశించారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళ భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవసరమైన మేరకు

# యూరియా పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

మండలంలో గత సంవత్సరం 14 మెట్రిక్ టన్నుల యూరియా వినియోగించబడిందని, ఈ సంవత్సరం ఇప్పటికే 11 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా మండలంలో అవసరం ఉన్న ప్రకారం 3, 4 రోజులలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలలో యూరియా అందుబాటులో ఉంచడం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూరియాను వ్యవసాయ సాగుకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని, ఈ క్రమంలో నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యమైన నిత్యవసర సరుకులు, తాజా కూరగాయలను వినియోగించాలని, వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. 6వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# విధులలో నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**- జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి దత్తరాం**

**- ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక**

**కాగజ్‌నగర్ టౌన్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి ప్రజా వేదిక కార్యక్రమంలో గత సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో 7 కోట్ల 28 లక్షల రూపాయల 420 పనులపై బృందాలు తనిఖీ నిర్వహించారు. ఇందుకుగాను తనిఖీ బృందం తనిఖీలో భాగంగా గుర్తించిన అభియోగాల మొత్తానికి సిబ్బంది పైన 31745 రూపాయల రికవరీ, 4000 రూపాయలు జరిమానా విధించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం మాట్లాడుతూ విధులలో నిర్లక్ష్యం వహించినట్లయితే అట్టి సిబ్బంది పైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రస్తుతానికి కాగజ్‌నగర్ మండలంలో జరిగిన పనులు ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్, సామాజిక బృందం ఎస్ టి ఎం వేణు, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ ఆంజనేయులు, అంబుడ్స్ పర్సన్ సాయి శ్రీ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ రమేష్, సోషల్ ఆడిట్ ఎస్ ఆర్ పి సాయిలు, ఏపీఓలు చంద్రశేఖర్, బుచ్చన్న, సామాజిక తనిఖీ బృందాలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు క్షేత్ర సహాయకులు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# రావణ దహనాన్ని అడ్డుకుంటాం

**బెల్లంపల్లి సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటి హాల్‌లో ఉమ్మడి దళిత సంఘాల ఐక్యవేదిక సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సమావేశంలో దళిత సంఘాన్ని బలోపేతం చేయడంలో భాగంగాసలహాలు సూచనలు స్వీకరించడం జరిగింది. మెజారిటీ సభ్యుల సూచన మేరకు విజయదశమి రోజున బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ మైదానంలో రావణాసురుని దహనం పేరుతో రాజకీయాలు చేస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ హిందు ఉత్సవ కమిటీ వాటి అనుబంధ సంస్థలు చాలామంది వ్యాపారుల దగ్గరాజకీయ నాయకుల దగ్గర డబ్బులు వసూలు చేసి రావణాసురున్ని కాల్చడం ఒక ఆటలాగా నీచమైన సాంస్కృతికి తెరలేపుతూ దళితుల మనోభావాలు దెబ్బ తీసేలా రావణాసురున్నీ కాల్చి ఆనందం పొందడాన్ని మేము వ్యతిరేకిస్తున్నావని అన్నారు. ఒకవేళ రావణాసురుని దహనం ఆపకపోతే ప్రతి దళిత కుటుంబం నుండి ఇంటికి ఒకరుబెల్లంపల్లి తిలక్ మైదానం వద్దకు వచ్చిఅడ్డుకుంటామని హెచ్చరించారు. దయచేసి అధికారులు రావణాసురుని దహనం కార్యక్రమానికి ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని, చేతులెత్తి ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల అధ్యక్షులుచిలుక రాజనర్సు, కుంభాల రాజేష్, ప్రధాన కార్యదర్శి రత్నం ఐలయ్య, కోశాధికారి గొడిసెల శ్రీహరి, ఉపాధ్యక్షులు కుష్ణపెల్లి రాజలింగు, గంగారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో అన్నదానం



కౌటాలలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**కౌటాల,సెప్టెంబర్ 17,ప్రభాతవార్త:**

కౌటాల మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం భవనం వద్ద మంగళవారం వివిధ గ్రామాల నుంచి యూరియా కోసం వచ్చిన రైతులకు కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొమురం మాంతయ్య మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి రైతుల కష్టాలు తెలిసిన ఏకైక వ్యక్తి మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పని అన్నారు. ప్రాంతాల నుంచి వచ్చిన వారికి కడుపునిండా అన్నం పెట్టి బాగున్నారా అని అడిగే ఏకైక వ్యక్తి కోనప్పెనని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కష్టాలు పట్టించుకోవడం లేదని యూరియా కోసం రైతులు నానా అవస్థలు పడుతున్నారని ఇకనైనా రైతులకు యూరియా సరిపడేలా సరఫరా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కోనేరు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 5వ రోజుకు చేరిన గిరిజన హాస్టల్స్ వర్కర్ల నిరవధిక సమ్మె

**మంత్రులకు జీతాలు పెంచి కార్మికుల జీతాలు తగ్గిస్తారా.. - సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్**




ఆసిఫాబాద్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్, కాంటినింజెంట్ వర్కర్ల సమస్యల పరిష్కారంకై కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట 5వ రోజు సమ్మె సంధర్భంగా పెద్ద సంఖ్యలో హాస్టల్స్ వర్కర్లు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రుల జీతాలు పెంచుతూ కాయ కష్టం చేసి తెల్ల వారు జమున నుండి రాత్రి వరకు పిల్లలకు బోజనాలు పెడుతూ వారు బాగుగోలు చూస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న కార్మికుల జీతాలు తగ్గిస్తారా అని అన్నారు గిరిజన హాస్టల్ వర్కర్లకు 7 నెలల నుండి వేతనాలు రాక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు అలాగే వేసవి కాలంలో వేతనాలు చెల్లించాలని ఇది వరకే సమ్మర్ క్యాంపు వేతనాలు కూడ పెండింగ్ లో ఉన్నాయని. అధికారులు స్పందించి వెంటనే పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు నిరవధిక సమ్మె సంధర్భంగా గిరిజన హాస్టల్ వర్కర్లను పర్మినెంట్/ టైం స్కేల్ చేయాలని అప్పటి వరకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలని పూర్తి కాలం పని చేస్తున్న వారందరికి పూర్తి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే హాస్టల్స్ లో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి గారు బహిరంగ సభలల్లో మాట్లాడుతూ పేద ఆదివాసి పిల్లలు మంచి చదువులు చదువుకోవడానికి సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని మాట్లాడుతున్నారు మా ప్రభుత్వ హాయంలో బడి పిల్లల్లో డ్రాప్ అవుట్ తగ్గాయని ప్రభుత్వమే పిల్లలకు మూడు పూటల భోజనం పెడుతుందని ఆరోగ్యంగా ఉండడానికి కారణం మా ప్రభుత్వమేనని ఈరోజు చదువుతున్నటువంటి పిల్లలు రేపటి రోజున డాక్టర్లు ఇంజనీర్లు కలెక్టర్లు కావడానికి కారణం పూర్తిగా ప్రభుత్వమేనని గొప్పలు చెప్పుకోవడం బాగుంది ఇది వాస్తవం కూడ. కానీ గిరిజన హాస్టల్ వర్కర్లు మాత్రం పాఠశాలల్లో పిల్లలను తమ పిల్లలుగా భావించి ప్రతిరోజు మూడు పూటల భోజనం వండిపెడుతూ ఆరోగ్యంగా ఉండడానికి కారణం. అవుతున్నారు. ఒక సీఎం స్థానంలో ఉండి అసలు విషయాన్ని పక్క తోవ పట్టించి. తమ ప్రభుత్వం యొక్క గొప్పలు చెప్పుకోవడం చాలా సిగ్గుచేటని నెలల తరబడి వేతనాలు రాకున్నా ఆ పిల్లలకు సకాలంలో భోజనాన్ని వండి పెడుతూ వారి బాగోవులు చూస్తున్న హాస్టల్ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని. లేని పక్షంలో పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీవేజ్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టేకం ప్రభాకర్ మరియు యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తొడసం వసంత్ రావ్, అడ శ్యాం రావ్, కోశాధికారి మరప రాంబాయి, యూనియన్ ఉపాధ్యక్షులు అరికెల కోటయ్య, యూనియన్ నాయకులు సదాశివ్ భారత్, రమేష్ కుడుమెత సంతోష్ శశికళ ప్రమీల ఇందు రామదాస్, గంగుబాయి జంగుదేవి సీతారాం తిరుపతి రుక్మాబాయి దివ్య, లక్ష్మి మాన్కు రాధబాయి ఇతరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి అండర్ 14 బాల్ బాడ్మింటన్ విజేత..

## ఆదిలాబాద్ బాలుర జట్టు

రెబ్బెన, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

ఈ నెల 13 నుండి 14 వరకు జనగామ జిల్లా కూనూరు గ్రామం నందు తెలంగాణ రాష్ట్ర స్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలలో ఈనెల 14న ఫైనల్ మ్యాచ్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ బాలుర జట్టు నల్గొండ పైన 3525, 35, 30 తేడాతో గెలిసి టైటిల్ సాధించాదని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి ఎస్. తిరుపతి తెలిపారు. గెలిచినా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాలుర జట్టును ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ అధ్యక్షులు కొత్తపల్లి. శ్రీనివాస్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలింపిక్ వర్కింగ్ అధ్యక్షులు ఆర్. నారాయణ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా ప్రధాన కార్యదర్శి. ఆర్. శ్రీనివాస్ రెడ్డి,షార్ప్ స్టార్ బాల్ బాడ్మింటన్ అధ్యక్షులు. వి. మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి. ఎమ్. వెంకటేశ్వర్లు, కోశాధికారి, యూ. శంకర్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ జాయింట్ సెక్రటరీ. ఎల్. హరిలాల్, పి.ఈ.టి. భాస్కర్ సార్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్ ఆర్.వి. రామకృష్ణ, జి. మల్లేష్, కె. మల్లేష్, రెడ్డి సతీష్, లింగారెడ్డి, పి.సదానంధం, పి సాంబయ్య, జి. శ్రీధర్, వి. సతీష్, చిన్ని, తౌఫిక్ అహ్మద్, సీనియర్ క్రీడాకారులు కె. నరేష్, దిలీప్, గోపాల్, శ్రీకాంత్ అభినందనలు తెలిపారు.

## బతుకమ్మ పండుగకు అన్ని వసతులు కల్పిస్తాం

**- మున్సిపల్ కమిషనర్ రాజేందర్**

కాగజ్‌నగర్ టౌన్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

రానున్న బతుకమ్మ పండుగను దృష్టిలో పెట్టుకుని కాగజ్‌నగర్ పట్టణంలోని గాంధీ చౌక్‌లో సమగ్ర ఏర్పాట్లు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఏ.రాజేందర్ అన్నారు. మంగళవారం ప్రత్యక్షంగా గాంధీ చౌక్‌ను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. రాబోయే బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవాలను ఆనందంగా నిర్వహించేందుకు ప్రత్యేక లైటింగ్, శుభ్రత పనులు, భద్రతా చర్యలు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారు. గాంధీ చౌక్ గతంలోనూ బతుకమ్మ వేడుకలకు ప్రధాన వేదికగా నిలిచినందున ఈసారి కూడా ఆ సాంప్రదాయాన్ని కొనసాగించేందుకు అన్ని వసతులు కల్పిస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ఇటీవల చౌక్‌లో చెట్లు ఎక్కువగా పెరిగిపోవడంతో పాములు సంచరిస్తున్నాయని, పిల్లలు పెద్దలు భయంతో ఆ ప్రదేశానికి వెళ్లడం మానేశారని స్థానిక వ్యాపారులు కమిషనరీ దృష్టికి తీసుకు రాగ వెంటనే స్పందించిన కమిషనర్, రెండు రోజుల క్రితం చెట్లను నరికించి విరిగిన కొమ్మలను తొలగించడానికి మున్సిపల్ సిబ్బందిని పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వ్యాపారులు, స్థానికులు పాల్గొని మున్సిపల్ అధికారులకు తమ సూచనలు తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.



పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజేందర్

## ఆయన కళ్ళు సజీవం...

**- మరణించినా జీవిస్తున్న జంగపల్లి రాజారాం**

**- నేత్రదానంతో ఇద్దరు అంధుల జీవితంలో వెలుగులు**



బెల్లంపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం బుధకుర్దు గ్రామానికి చెందిన జంగపల్లి రాజారాం (69) ప్రమాదవశాత్తు మరణించగా వారి అల్లుడు జనహిత సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఇప్ప రవి వారి కుటుంబ సభ్యులకు నేత్రదానం గురుంచి వివరించగా వారి కుటుంబ సభ్యులు పుట్టెడు దుఃఖంలో ఉండి నేత్రదానం ద్వారా ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపాలని భావించి నేత్రదానంకి అంగీకరించడంతో సదశయా ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ సహకారంతో ఎల్.వి ప్రసాద్ ఐ బ్యాంక్ సిబ్బంది సతీష్ నేత్రాలని స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ, జంగపల్లి రాజారాం కుటుంబ సభ్యుల స్ఫూర్తితో మరణించిన తరువాత నేత్ర, అవయవ, శరీరాలు కాల్చి బూడిద అయి వృధా కాకుండా దానం చేసి సమాజానికి ఉపయోగపడాలని నేత్రదానం చేసినపుడు మరణించిన తరువాత ఎనిమిది గంటలలోపు మరణించిన వ్యక్తి యొక్క కళ్లలోని కార్నియా పొరని మాత్రమే సేకరిస్తారని నేత్ర దానం ద్వారా ఇద్దరు అందులకి చూపు ప్రసాదించి వారి ద్వారా మరణించినా ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం ఉందని అన్నారు. వ్యక్తి బ్రెయిన్ డెడ్ అయినప్పుడు వారి అవయవాలు దానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో అవయవాలు అవసరం ఉన్న ఎనిమిది మంది ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని, అలాగే శరీర దానం ద్వారా పార్థివ దేహాన్ని వైద్య కళాశాలకి అందించి కొన్ని వేల వైద్య విద్యార్థుల బోధనకు ఉపయోగపడి ప్రజల వైద్య చికిత్సకి ఉపయోగపడే అవకాశం ఉందని ప్రజలందరూ అపోహలు వీడి నేత్ర, అవయవ, శరీర దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జనహిత సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఇప్ప రవి గతంలో వారి తల్లి నేత్రాలని, ఇప్పుడు వారి మామయ్య నేత్రాలని దానం చేసేందుకు కృషి చేసి ఆదర్శంగా నిలిచారని, నేత్రదాత జంగపల్లి రాజారాం కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వీరి స్ఫూర్తితో ప్రజలు మరింత నేత్రదానం కొరకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, కుటుంబ సభ్యులు బంధు మిత్రులు పాల్గొన్నారు.

## నూతన జీఎంను సన్మానించిన సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం

(మొదటిపేజీ తరువాయి)

వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు రాము, లైజెనింగ్ ఆఫీసర్ బాబు జాదవ్, ఏరియా గౌరవ అధ్యక్షులు డీజిఎం దూప్ సింగ్ సింగ్ఏరియా సర్వే డివైజియం భూక్యా దేశాయ్, ఏరియా జనరల్ సెక్రటరీ ధరావత్ తిరుపతి, ఏరియా వైస్ ప్రెసిడెంట్ రాంబాబు, ఆర్గనైజర్ సెక్రెటరీ బి ప్రవీణ్, ట్రెజరీ మూడు బాలకృష్ణ, కాజీపేట టు పిట్ సెక్రటరీ బోడ కాసీం, రవి, రాజ్ కుమార్, కిషన్, రాజశేఖర్ మొదలైన పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

జన్నారం, సెప్టెంబర్16, ప్రభాతవార్త

మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు దాముక కమలాకర్ ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నాడు. జన్నారం మండల మాల మహానాడు ఆధ్వర్యంలో మంగళవారం రోజున రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న దాముక కమలాకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడంలో కృషిచేసిన ఉపాధ్యాయుడు దాముక కమలాకర్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల సురేష్, మండల అధ్యక్షుడు దాముక కరుణాకర్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు చిట్టిమల్ల భరత్ కుమార్, మేకల మాణిక్యం, కోడే ఇసాక్, సామల లక్ష్మిరాజం, కట్టెకోల మహేష్, సారధి సురేష్, ముల్కల్ల ప్రభాకర్, అల్లాటి రాజన్న, తోకల ఎల్లయ్య, కామిల్ల గంగన్న, మంత్రి రాజ్, మంత్రి అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు

**- విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలి - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

నస్పూర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల పర్యవేక్షిస్తూ



ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యమైన నిత్యవసర సరుకులు, తాజా కూరగాయలను వినియోగించాలని, వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, చట్టాల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**- సీసీసీ నస్పూర్ ఎస్సై యు. ఉపేందర్ రావు**

నస్పూర్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



సైబర్ నేరాల, చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సీసీసీ నస్పూర్ ఎస్ఐ యు. ఉపేందర్ రావు అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సంఘం మల్లయ్యపల్లిలో పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో స్థానికులకు అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కా ప్రమాదకరమన్నారు. ప్రజలు, యువత సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. గుర్తు తెలియని వారికి వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వకూడదని సూచించారు. బ్యాంకుల నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి మోసపూరితంగా వ్యవహరిస్తున్నారని, బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్, ఓటీపీ వివరాలు తెలప కూడదని అన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోలీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫొటోలు డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యం తలెత్తుతాయని, మాదక కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎజాజ్, కానిస్టేబుళ్లు అశోక్, నాగరాజు, కాంగ్రెస్ నాయకులు తిరుపతి, సదానందం, బిజెపి శ్రీరాంపూర్ జోన్ ప్రధాన కార్యదర్శి సదయ్య కళాజాత బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గడ్డం వినోద్ జన్మదిన వేడుకలు

వేమనపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ 69వ జన్మదిన వేడుకలు మంగళవారం వేమనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ జడ్పీటీసీ సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ వేడుకలో మాజీ ఎంపీపీలు ఆకుల లింగా గౌడ్, కుర్రు వెంకటేశం, మాజీ వైస్ ఎంపీపీలు ఒడిల రాజన్న, గణపతి, మాజీ కో ఆప్షన్ సభ్యులు జాహిద్ అలీ, అదే శంకర్, గాలి మధు, తోకల రామచందర్, కిష్టయ్య, కొమురం రమేష్, మోర్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు రోజుల్లో లాభాల వాటా పై ప్రకటన

**- ఐఎన్టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు, కాంపెల్లి సమ్మయ్య**

నస్పూర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త



సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల సాధనకు తమ వంతు కృషి చేస్తామని ఐఎన్టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు, కాంపెల్లి సమ్మయ్య అన్నారు. మంగళవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. ఈనెల 12న సింగరేణి సీఎండీతో జరగాల్సిన స్ట్రక్చర్ సమావేశాన్ని గుర్తింపు కార్మిక సంఘం నాయకులు బహిష్కరించడం సరికాదని, కార్మికుల సమస్యల పట్ల ఏఐటీయూసీ అవలంబిస్తున్న తీరును ఖండిస్తున్నామని అన్నారు. కార్మికులు తమకు న్యాయం చేస్తారని, సమస్యలు పరిష్కరిస్తారని ఏఐటీయూసీని గుర్తింపు సంఘంగా గెలిపిస్తే, కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని, ఏఐటీయూసీ తీరును కార్మిక వర్గం గమనించాలని పేర్కొన్నారు. ఐఎన్టీయూసీ నాయకులపై అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. రెండు రోజుల్లో లాభాల వాటా పై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసే అవకాశం ఉందని అన్నారు. 190 అండర్ గ్రౌండ్, 240 సర్ఫేస్ మస్టర్లు పూర్తి చేసిన బదిలీ వర్కర్లకు జనరల్ అసిస్టెంట్ ప్రమోషన్ ఇవ్వాలని, 3700 పెండింగ్ కేసులు మానవతా దృక్పథంతో లోక్ అదాలత్‌లో పరిష్కరించాలని, డిపెండెంట్ ఉద్యోగాలకు సంబంధించిన విజిలెన్స్ కేసులు పరిష్కరించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి సంస్థ పరిస్థితిని వివరించామని తెలిపారు. సింగరేణి కార్మికులకు ఏరియా ఆస్పత్రిలో మెరుగైన వైద్య సదుపాయాలు అందడం లేదని, డిస్మిస్ అయిన గైర్హాజరు ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు కలవేన శ్యామ్, ఏనుగు రవీందర్ రెడ్డి, భీమ్ రావు, గరిగ స్వామి, తిరుపతి రాజు, పేరం రమేష్, భీమ్ రవి, మెండే వెంకటి, రామిడి మహేందర్ రెడ్డి, నీలం సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బంధువుల ఆగడాల నుంచి రక్షించండి కాపాడండి

బెల్లంపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త




బంధువుల ఆగడాల నుంచి తమ కుటుంబానికి ప్రాణ రక్షణ కల్పించాలని భీమిని మండలం మల్లిడి గ్రామపంచాయతీ దుబ్బ గూడెం గ్రామానికి చెందిన తండ్రి, కొడుకులు పెద్దపల్లి వెంకటేశం, పెద్దపల్లి ప్రశాంత్ పోలీసులను వేడుకుంటున్నారు. మంగళవారం రోజున బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని సర్వే నంబర్ 48లో 30 ఏళ్లుగా సాగు చేస్తున్న తమ రెండెకరాల లావని పట్టా భూమిలో తమ పెదనాన్నలు పెద్దపల్లి శంకరి, పెద్దపల్లి రామయ్య, వీరి కుమారులు పెద్దపల్లి నగేష్, పెద్దపల్లి సురేష్, పెద్దపల్లి గణేష్‌లు ఇటీవల దౌర్జన్యంగా వచ్చి బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో అనేకసార్లు అప్పటి భీమిని ఎస్సై వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేసిన పట్టించుకోక పోగా తనపైనే రౌడీషీట్ పెట్టారని పెద్దపల్లి ప్రశాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమే బెల్లంపల్లిలో ఏసీపీని సంప్రదిస్తే తనపై ఆరు తప్పుడు కేసులు పెట్టినట్లు తెలిసిందని ప్రశాంత్ పేర్కొనారు. తన తాత ఉమ్మడి వారసత్వంగా సంక్రమించిన భూమి లో పంపకాలు కాకుండానే ఇంటి నిర్మాణం చేపడుతుంటే అడ్డుకోబోయిన తనపై దాడి చేసి గాయపరిచారని తెలిపారు. తాను పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా భీమిని ఆసుపత్రిలో చికిత్స చేశారని తెలిపారు. తాను ఎన్నిసార్లు పోలీసులను న్యాయం కోసం వేడుకున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు చేసిన వారికే పోలీసులు వత్తాసు పలుకుతున్నారన్నారు. తమ పై దాడి చేసిన తన పెదనాన్న పెద్దపల్లి శంకర్ అతని కుమారులపై పోలీసులు చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. సర్వేనెంబర్ 46లో గల తమ వ్యవసాయ భూమిలో తాము వేసుకున్న పత్తి చేనుపై పెద్దపల్లి గణేష్‌లు గడ్డి మందు పిచికారి చేయడంతో పత్తి పంట నష్టపోయానని ఈ విషయంలో పోలీసులు తగు విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకొని తమ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రశాంత్, అతని తండ్రి వెంకటేశంలు వేడుకున్నారు.

## దేవాదాయశాఖలో విలీనం చేయాలని గ్రామస్తుల వినతి

దిలావర్పూర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త



నంది అడుగు మందిరమును దేవాదాయ శాఖలో విలీనం చేయాలని కోరుతూ కదిలి, కుస్లి, మడేగాం ప్రజలు మంగళవారం ఆదిలాబాద్‌లోని దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నవీన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దిలావర్పూర్ మండలం కదిలి గ్రామ శ్రీ మాతా అన్నపూర్ణ పాపహరేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఓ వ్యక్తి నంది అడుగు మందిరమును నిర్మించారు. ఇది కదిలి ఆలయానికి సంబంధించినదని ఓ ప్రైవేటు వ్యక్తి దాతలను కల్లి బొల్లి మాటలు చెప్పి మందిరమును నిర్మించారని తెలిపారు. ఈ స్థలము ఇక్కడ నిర్మించిన ఆలయము అంతా పురాతన ఆలయానికి సంబంధించినదని దీనిని వెంటనే దేవదాయ శాఖలో విలీనం చేయాలని ఆయనను కోరారు. దీనిపై పూర్తి విచారణ చేసి చర్యలు చేపడతామని వారికి తెలిపారు. ఇందులో మూడు గ్రామాలకు చెందిన నాయకులు, భక్తులు ఉన్నారు.

## 18న ఆయుర్వేద వైద్య శిబిరం

నస్పూర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

ఈనెల 18న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నస్పూర్ పట్టణంలోని మనోరంజన్ సముదాయంలో డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు బీపీ, షుగర్, కీళ్ల నొప్పులు, నడుము నొప్పులకు పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు.



## పెయింటింగ్ కార్మిక సంఘం ఎన్నిక

**- గాండ్ల సమ్మయ్యకు గౌరవాధ్యక్ష పదవి**

రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో మంగళవారం పెయింటింగ్ కార్మిక సంఘం కార్యవర్గ సభ్యుల ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. సుమారు 200 మంది పెయింటింగ్ కార్మికులు పాల్గొని గాండ్ల సమ్మయ్యను సంఘ గౌరవాధ్యక్షుడిగా పార్టీలకతీతంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బత్తుల మీనయ్య, ప్రధాన కార్యదర్శిగా కందుగుల శ్రీకాంత్, కోశాధికారిగా గోరంట్ల వెంకటస్వామి, సహాయ కార్యదర్శులుగా రవి, నల్లవెల్లి దేవేందర్, ఉపాధ్యక్షుడిగా బత్తిని శ్రీనివాస్, ఆర్గనైజర్‌గా ఆవుల శ్రీనివా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వృద్ధుడుపై కుక్క దాడి... తీవ్రమైన గాయం

దిలావర్పూర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త



దిలావర్పూర్ గ్రామానికి చెందిన ముజ్గీ ముత్యం అనే వృద్ధుడిపై ఓ కుక్క దాడి చేసింది. ప్రతి రోజు ఉదయం పూట వ్యవసాయ పొలానికి వెళుతుండగా అనుకోకుండా ఓ కుక్క తనపై దాడి చేసిందని తెలిపారు. దీనితో తన ఎడమ కాలి పై తీవ్రంగా కాటు వేయడంతో బలమైన గాయం ఏర్పడింది. దీనితో రక్తస్రావం తీవ్రంగా జరిగింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. కొన్ని రోజులుగా గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని అధికారులు పట్టించుకోవడంలేదని తెలిపారు ఇకనైనా అధికారులు స్పందించి కుక్కల బెడదను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.